## ఎస్సీ, ఎస్టీ సంక్షేమం

**ఎస్సీలకు డీబీటీ ద్వారా 5 ఏళ్లలో ఇప్పటికే రూ.45,412 కోట్లు, నాన్ డీబీటీ ద్వారా రూ.23,469 కోట్లు అందించాం.**

**ఎస్టీలకు డీబీటీ ద్వారా 5 ఏళ్లలో ఇప్పటికే రూ.13,389 కోట్లు, నాన్ డీబీటీ ద్వారా రూ.5,963 కోట్లు అందించాం.**

### 2019 మేనిఫెస్టోలో చెప్పినట్టుగా...

- ఎస్సీలకు 3 (మాల, మాదిగ, రెల్లి తదితర కులాలకు) కార్పొరేషన్లు. పారదర్శకంగా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ల అమలు.
- అసైన్డ్ భూములపై శాశ్వత హక్కులు కల్పించాం.
- 500 మంది గిరిజన జనాభా ఉన్న ప్రతి తండా, గూడెంను పంచాయతీగా వర్గీకరిస్తూ 165 గ్రామ పంచాయతీల ఏర్పాటు చేశాం. ఎస్సీ, ఎస్టీ కాలనీలు, గిరిజన తండాల్లో 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ ఇచ్చాం. ■ గిరిజన ప్రాంతాల్లోని 497 సచివాలయాల్లో అన్ని ఉద్యోగాలూ స్థానిక గిరిజనులకే ఇచ్చాం.
- గిరిజనులకు ప్రత్యేకంగా అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాలు ఏర్పాటు చేశాం.
- పార్వతీపురం, పాడేరులో రెండు మెడికల్ కాలేజీలు, కురుపాంలో ట్రైబల్ ఇంజినీరింగ్ కాలేజీ, సాలూరులో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశాం.
- సీతంపేట, పార్వతీపురం, రంపచోడవరం, దోర్నాల, బుట్టాయిగూడెంలో 5 మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణం.
- **అటవీ భూములను సాగుచేసుకునే రైతులకు ఆర్వోఎఫ్ఆర్, డీకేటీ పట్టాలిచ్చాం. తద్వారా 1.54 లక్షల గిరిజన కుటుంబాలకు 3.22 లక్షల ఎకరాల భూమి పంపకం జరిగింది. ఇలా ఇవ్వడమే కాకుండా రైతు భరోసా సొమ్ము కూడా పెట్టుబడి సాయం కింద ఇస్తున్నాం.**

### మేనిఫెస్టోలో చెప్పకపోయినా...

- ఎస్సీ, ఎస్టీలకు ఉప ముఖ్యమంత్రి పదవులు ఇచ్చాం.
- విజయవాడలో రూ.404 కోట్లతో 206 అడుగుల అంబేద్కర్ 'సామాజిక న్యాయ మహాశిల్పం' నిర్మించాం.
- ప్రతి గ్రామంలో విలేజ్ క్లినిక్, ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్షతో గిరిజనులకు మెరుగైన వైద్యం. గిరిజన ప్రాంతాల్లో 24/7 వైద్య సౌకర్యం కల్పించాం.
- రాష్ట్ర స్థాయిలో ఒక చైర్మన్, ఐదుగురు సభ్యులతో ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేశాం. **వచ్చే 5 ఏళ్లూ ఇది కొనసాగుతుంది.**

### వచ్చే 5 ఏళ్లలో...

- మొత్తం జనాభాలో కనీసం 50% దళితులు ఉండి, దళితుల జనాభా 500కు పైన ఉన్న ఆవాసాలను ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటు చేస్తాం.

## క్రిస్టియన్ మైనార్టీలు

**మైనార్టీ సబ్ ప్లాన్ పారదర్శకంగా అమలు**

- పాస్టర్లకు వివాహ రిజిస్ట్రార్ లైసెన్స్ సచివాలయ స్థాయిలోనే అప్లికేషన్, సర్టిఫికెట్ డెలివరీ అయ్యేలా సులభతరం చేశాం.
- పాస్టర్లకు మొట్టమొదటిసారిగా రూ.5వేల గౌరవవేతనం ఇస్తున్నాం.
- హోలీ ల్యాండ్ వెళ్లే క్రిస్టియన్లకు సాయం ■ వైయస్ఆర్ బీమా
- పాస్టర్లకు జగనన్న కాలనీల్లో ఇళ్ల స్థలాలు, ఇళ్ల నిర్మాణం

**వచ్చే 5 ఏళ్లలో...** ప్రార్థనా స్థలాల నిర్వహణకు ప్రత్యేక నిధి.

## బీసీ సంక్షేమం

**ఇప్పటికే డీబీటీ ద్వారా రూ.1.28 లక్షల కోట్లు, నాన్ డీబీటీ ద్వారా రూ.53 వేల కోట్లు అందించాం**

**175 అసెంబ్లీ, 25 లోక్‌సభ.. మొత్తం 200 స్థానాల్లో దేశంలో ఎక్కడా లేనివిధంగా ఏకంగా 50శాతం అంటే 100 సీట్లు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకే 2024 ఎన్నికల్లో కేటాయించాం.** బీసీలను బ్యాక్‌బోన్ క్లాస్‌గా చేశాం. డిప్యూటీ సీఎం, స్పీకర్, మంత్రి పదవులు, రాజ్యసభ సభ్యత్వాలు, నామినేటెడ్ పదవులు.. ఇలా రాజకీయ సాధికారతనూ సాకారం చేశాం.

### 2019 మేనిఫెస్టోలో చెప్పినట్టుగా...

- బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల రాజకీయ ఎదుగుదల కోసం అన్ని నామినేటెడ్ పదవుల్లో 50% రిజర్వేషన్లు, వారి ఆర్థిక ఎదుగుదల కోసం అన్ని నామినేటెడ్, కాంట్రాక్ట్ వర్క్‌లో కూడా 50% రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం చేశాం.
- బీసీ ఉప ప్రణాళిక అమలు చేశాం. ■ శాశ్వత ప్రాతిపదికన బీసీ కమిషన్ ఏర్పాటు చేశాం. ■ కుల సర్వేని చేపట్టాం.
- బీసీల్లో ఉప కులాలకు 56 కొత్త కార్పొరేషన్లు ఏర్పాటు
- తిరుమలలో శ్రీవారి గర్భగుడి తలుపులు సన్నిధి గొల్లలు తెరిచే సంప్రదాయం పునరుద్ధరించాం. గొర్రెల కాపరులకు చనిపోయిన ప్రతి గొర్రెకూ రూ.6 వేల బీమా.
- వైయస్ఆర్ బీమా ద్వారా సహజ మరణానికి రూ.లక్ష, ప్రమాదంలో చనిపోతే రూ.5 లక్షల సాయం ఇస్తున్నాం.

## నాయీ బ్రాహ్మణులు

### మేనిఫెస్టోలో చెప్పకపోయినా...

- 'మంగలి' వంటి అభ్యంతరకర పదాలను నిషేధిస్తూ జీఓ.
- దేవాలయాల్లో క్షురకర్మ చేసే నాయీ బ్రాహ్మణులకు కనీసం రూ.20 వేల గౌరవ వేతనం. ఆలయాల పాలక మండళ్లలో మొదటిసారిగా నాయీ బ్రాహ్మణులకు చోటు.
- నాయీ బ్రాహ్మణులకు ప్రత్యేక కార్పొరేషన్
- షాపులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్

## ముస్లిం మైనార్టీలు

**మైనార్టీ సబ్ ప్లాన్ పారదర్శకంగా అమలు**

### 2019 మేనిఫెస్టోలో చెప్పినట్టుగా...

- వక్ఫ్ బోర్డ్, ముస్లిం మైనార్టీల ఆస్తుల రీసర్వే, పరిరక్షణ
- హజ్ యాత్రకు సాయం చేశాం ■ వైయస్ఆర్ బీమా
- ఇమామ్‌లకు జగనన్న కాలనీల్లో ఇళ్ల స్థలాలు, ఇళ్లు ఇచ్చాం.
- ఇమామ్‌లకు రూ.10 వేలు, మౌజమ్‌లకు రూ.5 వేలు పెంచిన గౌరవ వేతనం ఇచ్చాం.

### మేనిఫెస్టోలో చెప్పకపోయినా...

- డిప్యూటీ సీఎం, మండలిలో డిప్యూటీ చైర్‌పర్సన్ ఇచ్చి గౌరవించాం.
- రెండో అధికారిక భాషగా ఉర్దూను చేశాం.
- హజ్ యాత్రకు విజయవాడ నుంచే వెళ్లేలా ఎంబార్కేషన్ పాయింట్ ■ ఏపీ మైనార్టీస్ కాంపోనెంట్ చట్టం చేశాం.

### వచ్చే 5 ఏళ్లలో..

- ప్రార్థనా స్థలాల నిర్వహణకు ప్రత్యేక నిధి.

## కాపు సంక్షేమం

**5 ఏళ్లలో ఇప్పటికే రూ.34 వేల కోట్లకుపైగా ఖర్చు**

### 2019 మేనిఫెస్టోలో చెప్పినట్టుగా...

- కాపు సంక్షేమం కోసం 5 ఏళ్లలో రూ.10వేల కోట్లు కేటాయించి ఖర్చు చేస్తామని చెప్పాం. కానీ అంతకంటే మిన్నగా ఇప్పటికే రూ.34 వేల కోట్లకుపైగా కాపు కార్పొరేషన్ ద్వారా ఖర్చు చేశాం.

### మేనిఫెస్టోలో చెప్పకపోయినా...

- ఉపముఖ్యమంత్రి, కీలక మంత్రి పదవులు ఇచ్చాం.

## ఓసీల సంక్షేమం

- 2019 మేనిఫెస్టోలో చెప్పినట్టుగా కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, నిధులు వెచ్చించాం. ■ ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేశాం. ఆర్యవైశ్య సత్రాలు నడిపే హక్కు వారికే ఇచ్చాం. **వచ్చే 5 ఏళ్లూ వీరి సంక్షేమం ఇలాగే కొనసాగుతుంది.**

## హిందూ దేవాలయాలు

**ఇప్పటిదాకా రూ.1,376 కోట్లతో 1056 పురాతన ఆలయాల పునరుద్ధరణ, నూతన ఆలయాల నిర్మాణం చేశాం**

### 2019 మేనిఫెస్టోలో చెప్పినట్టుగా...

- అర్చకులకు రిటైర్‌మెంట్ విధానం రద్దు చేశాం
- అర్చకుల వేతనాల పెంపు అమలు చేశాం
- అర్చకులకు జగనన్న కాలనీల్లో ఇళ్ల స్థలాలు, ఇళ్ల నిర్మాణం చేశాం

### మేనిఫెస్టోలో చెప్పకపోయినా...

- బ్రాహ్మణ కార్పొరేషన్‌కు నిధులు పెంచాం
- 5,416 ఆలయాలకు నిత్య ధూప, దీప, నైవేద్యాలకు నిధులు ఇచ్చాం
- గత ప్రభుత్వం కూల్చేసిన ఆలయాల పునర్నిర్మాణం చేశాం
- దేవాలయ బోర్డుల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు 50% రిజర్వేషన్ కల్పించాం
- విజయవాడలోని కనకదుర్గమ్మ గుడిలో రూ.216 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాం
- శ్రీశైలం మల్లికార్జునస్వామి దేవాలయంలో రూ.175 కోట్లతో అభివృద్ధి పనులు. 5,300 ఎకరాల భూవివాదాల పరిష్కారం.

**వచ్చే 5 ఏళ్లలో..** దేవాలయాల నిర్వహణకు ప్రత్యేక నిధి.

## కులవృత్తిదారులు, చిరు వ్యాపారులు

### 2019 మేనిఫెస్టోలో చెప్పినట్టుగా...

- కులవృత్తిదారులు, చిరువ్యాపారులకు గుర్తింపు కార్డులు ఇచ్చాం. జగనన్న తోడు ద్వారా సున్నావడ్డీకే రూ.10వేల రుణ సదుపాయం కల్పించాం. మొత్తం రూ.3,373 కోట్ల రుణ సదుపాయం, 16 లక్షల మందికి మేలు చేశాం.

### వచ్చే 5 ఏళ్లలో..

- **జగనన్న తోడు రుణ పరిమితి రూ.10 వేల నుంచి రూ.15వేలకు తక్షణమే పెంపు.** సక్రమంగా రుణాలు చెల్లించేవారికి ఏటా రూ.1,000 పెంపుతో వచ్చే 5 ఏళ్లలో **గరిష్ఠంగా రూ.20,000** వరకు వడ్డీలేని రుణాలు అందజేస్తాం.

## జగనన్న చేదోడు

**ఇక పై రూ.1 లక్ష వరకు**

- షాపులున్న నాయీ బ్రాహ్మణులు, టైలర్లు, రజకులకు ఏటా రూ.10వేల చొప్పున 5 ఏళ్లలో ఒక్కొక్కరికీ రూ.50 వేల సాయం. ఇప్పటికే 3.38 లక్షల మందికి **రూ.1,260 కోట్లు** ఇచ్చాం. **వచ్చే 5 ఏళ్లూ ఈ పథకం కొనసాగిస్తాం.**

**వచ్చే 5 ఏళ్లూ వీరందరి సంక్షేమం ఇలాగే కొనసాగిస్తాం**

**సామాజిక భవనాల కట్టడాలకు ప్రత్యేక నిధి**

## ప్రభుత్వ ఉద్యోగులు

**రిటైర్‌మెంట్ వయసును 62 ఏళ్లకు ఇప్పటికే పెంచాం**

- ఓపీఎస్ విధానానికి వెళ్లలేకపోయినా.. ఉద్యోగుల భద్రత, భవిష్యత్తరాలు, రాష్ట్ర ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని.. పదవీ విరమణ చేయబోతున్న ఉద్యోగుల కోసం గ్యారెంటీడ్ పెన్షన్ విధానం (జీపీఎస్) తీసుకొచ్చాం.
- అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, మునిసిపల్ పారిశుధ్య కార్మికులు, హోంగార్డులు, 108, 104 వాహనాల డ్రైవర్లు, ఆశా వర్కర్లు... ఇలా వివిధ ప్రభుత్వ ఉద్యోగుల జీతాలను గతానికి భిన్నంగా భారీగా పెంచాం. ఫలితంగా 3 లక్షలకుపైగా ఉద్యోగులకు లబ్ధి చేకూరింది.
- ప్రభుత్వంలో ఏపీఎస్ ఆర్టీసీ విలీనం. ఏటా రూ.3,600 కోట్ల భారం. తద్వారా 52 వేల మందికి మంచి చేశాం.
- కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్. తద్వారా 10 వేల మందికి మంచి చేశాం.
- పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ప్రతి జిల్లాలో ప్రత్యేక సెల్, సైనికులు, మాజీ సైనికుల సమస్యల పరిష్కారానికి ప్రతి జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశాం.
- పోలీసులకు వీక్లీఆఫ్ ఇచ్చాం. అమలులో ఉన్న చిన్న చిన్న సమస్యలను పరిష్కరిస్తాం.
- ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా ఆప్కాస్ ఏర్పాటు. తద్వారా కమీషన్లు, దళారీలు లేకుండా జీతాలు, పీఎఫ్, ఈఎస్ఐ వారికి అందేలా చూస్తున్నాం.

### వచ్చే 5 ఏళ్లలో...

- జగనన్న విదేశీ విద్యా దీవెనకు ఎంపిక కాని ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు ఈ ఏడాది నుంచి విదేశీ విద్యకు వారు తీసుకునే రుణంలో రూ.10 లక్షల వరకు.. పూర్తి వడ్డీని కోర్సు పూర్తయ్యే వరకు లేదా గరిష్ఠంగా 5 ఏళ్లపాటు చెల్లిస్తాం.
- **రూ.25 వేల వరకు జీతం పొందే ఆప్కాస్, అంగన్‌వాడీలు, ఆశావర్కర్లు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కుటుంబాలు విద్య, వైద్యానికి, ఇళ్లకు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో విద్య, వైద్యానికి, ఇళ్లకు సంబంధించిన అన్ని నవరత్న పథకాలూ వారికీ వర్తింపు.**
- ఇల్లు లేని ప్రభుత్వ ఉద్యోగులకు తమ సొంత జిల్లాలోనే ఇళ్ల స్థలాలు. 60 శాతం ఖర్చును ప్రభుత్వం భరిస్తుంది.

## అగ్రిగోల్డ్

- 10.40 లక్షల మందికి రూ.906 కోట్లు ఇప్పటికే అందించాం.

## జీవన బీమా

- వైయస్ఆర్ జీవన బీమా ద్వారా సహజ మరణానికి రూ.లక్ష, ప్రమాదంలో చనిపోయినా, శాశ్వత వికలాంగులు అయినా రూ.5 లక్షలు సాయం చేశాం.
- **వచ్చే 5 ఏళ్లలో.** గిగ్ వర్కర్స్ (స్విగ్గీ, జొమాటో, అమెజాన్ వంటి సంస్థల్లోని డెలివరీ బాయ్స్) ప్రమాదవశాత్తూ మరణిస్తే రూ.5 లక్షల బీమా కల్పిస్తాం.

## జర్నలిస్టులు

- 60% ఖర్చును ప్రభుత్వమే భరిస్తూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలిచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం.

**వచ్చే 5 ఏళ్లూ వీరందరి సంక్షేమం ఇలాగే కొనసాగిస్తాం**

## పరిశ్రమలు

**ఈ 5 ఏళ్లలో రూ.85,543 కోట్ల పెట్టుబడులు, 28.89 లక్షల ఉద్యోగాలు వచ్చాయి**

### 2019 మేనిఫెస్టోలో చెప్పినట్టుగా...

- పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం ఇచ్చాం.

### మేనిఫెస్టోలో చెప్పకపోయినా...

- ఎమ్ఎస్ఎమ్ఈలకు రూ.2,087 కోట్ల ప్రోత్సాహకాలు అందించాం.

## మౌలిక సదుపాయాలు/ వసతులు

### మేనిఫెస్టోలో చెప్పకపోయినా...

- సుమారు రూ.20,000 కోట్లతో 4 పోర్టులు, 10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు, రూ.4,592 కోట్లతో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మిస్తున్నాం. **వచ్చే 5 ఏళ్లలో వీటిని పూర్తి చేస్తాం.**

### వచ్చే 5 ఏళ్లలో...

- ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరుపై ప్రత్యేక శ్రద్ధ.
- రోడ్ల మరమ్మతులు, అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ.
- రోడ్లు, పార్కులు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలతో స్మార్ట్ సిటీలుగా జిల్లా కేంద్రాలను అభివృద్ధి చేసేలా తొలి దశలో రూ.2,000 కోట్ల కేటాయింపు.
- ప్రతి జిల్లాలో పీపీపీ పద్ధతిలో ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేసే దిశగా అడుగులు.
- ఎమ్ఎస్ఎమ్ఈలకు ఇప్పటికే రెండుసార్లు ప్రోత్సాహకాలు ఇచ్చాం. ఇకపై ప్రతి సంవత్సరం ఇచ్చే విధంగా అడుగులు.

## రాజధాని

- 2024లో వైయస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ ఏర్పడగానే విశాఖ పరిపాలనా రాజధానిగా పాలన. రాష్ట్రాభివృద్ధికి గ్రోత్ ఇంజిన్‌లా పనిచేసేలా విశాఖను అభివృద్ధి చేస్తాం. అమరావతిని శాసన రాజధానిగా, కర్నూలును న్యాయ రాజధానిగా అభివృద్ధి చేస్తాం.

## వైయస్ఆర్ జలయజ్ఞం

### 2019 మేనిఫెస్టోలో చెప్పినట్టుగా...

- ఎన్ని అడ్డంకులు వచ్చినా పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసేందుకు అడుగులు వేశాం. రక్షిత మంచినీరు, సాగునీరు కల నిజం చేస్తున్నాం.
- నెల్లూరు, సంగం బ్యారేజీలు, అవుకు రెండో టన్నెల్ పూర్తి చేశాం. వెలిగొండ 2 సొరంగాలు పూర్తి చేశాం. కుప్పం బ్రాంచి కెనాల్ పూర్తి చేసి కుప్పానికి కృష్ణా జలాలు అందించాం.
- పత్తికొండ, డోన్, ఆలూరు, పాణ్యం నియోజకవర్గాల్లో 77 చెరువుల అనుసంధానం పూర్తి చేశాం.
- బ్రహ్మంసాగర్, గండికోట, చిత్రావతి రిజర్వాయర్లు ఆర్‌అండ్ఆర్ సమస్యలు, సాంకేతిక సమస్యలు పరిష్కరించి పూర్తి సామర్థ్యంతో నీరు నింపాం.

### వచ్చే 5 ఏళ్లలో..

- జలయజ్ఞం ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తాం.

## సుపరిపాలన

**లంచాలు, అవినీతి, వివక్ష లేకుండా, కులం, మతం, పార్టీలు, ప్రాంతం చూడకుండా సుపరిపాలన అందించాం**

### 2019 మేనిఫెస్టోలో చెప్పినట్టుగా...

- ప్రతి పార్లమెంట్ నియోజకవర్గాన్ని జిల్లా చేశాం.
- పథకాల డోర్ డెలివరీ చేశాం ■ రేషన్ బియ్యం డోర్ డెలివరీ చేశాం.
- గ్రామ, వార్డు సచివాలయాలతో గ్రామ స్వరాజ్యం సాకారం.
- 50 నుంచి 70 ఇళ్లకు ఓ వాలంటీర్‌ని నియమించాం.
- పథకాలకు సంబంధించిన సమస్యలేవైనా 72 గంటల్లోనే పరిష్కారం, 6 నెలలకోసారి బై యాన్యువల్ శాంక్షన్స్ చేశాం.
- ఫ్రీ జోన్‌గా రాజధాని ప్రాంతం. వికేంద్రీకరణ లక్ష్యంగా 3 ప్రాంతాల అభివృద్ధి చేస్తున్నాం.

### మేనిఫెస్టోలో చెప్పకపోయినా...

- అర్హతే ప్రామాణికంగా సంతృప్త స్థాయిలో సంక్షేమ పథకాలు
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అమలు చేశాం.
- జగనన్న సురక్షతో కోటి సర్టిఫికెట్లు వారి ఇళ్లకే ఇచ్చాం.
- భూ సమస్యలకు పరిష్కారం చెబుతూ 100 ఏళ్ల తర్వాత సమగ్ర భూ సర్వే చేపట్టాం.

**వచ్చే 5 ఏళ్లూ ఈ సుపరిపాలన ఇలాగే కొనసాగిస్తాం**

## వచ్చే 5 ఏళ్లలో పూర్తి చేస్తాం

- పోలవరం ప్రాజెక్టు
- 17 మెడికల్ కాలేజీల నిర్మాణం
- నిర్మాణంలో ఉన్న 4 పోర్టులు, 10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు
- భోగాపురం ఎయిర్‌పోర్ట్
- ప్రభుత్వ బడులు, హాస్టళ్లు, అంగన్‌వాడీలు, ఆసుపత్రుల్లో నాడు-నేడు.
- పేదలందరికీ ఇళ్ల స్థలాలు, మొదలు పెట్టిన ఇళ్ల నిర్మాణ విప్లవం పూర్తి చేస్తాం
- భూముల రీసర్వే
- ● ఆక్వా యూనివర్సిటీ ● లా యూనివర్సిటీ ● డాక్టర్ అబ్దుల్ హక్ యూనివర్సిటీ ● గిరిజన ఇంజినీరింగ్ కాలేజీ, గిరిజన యూనివర్సిటీ
- ఇప్పటికే మొదలుపెట్టిన అగ్రి టెస్టింగ్ ల్యాబులు, కోల్డ్ స్టోరేజీలు, గోడౌన్లు, ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్లు
- ఎడెక్స్ ద్వారా మరిన్ని ఆన్‌లైన్ వర్టికల్స్, ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీలతో సర్టిఫికేషన్ మరింత ముందుకు.
- ఇప్పటికే ఉన్న ఇంగ్లీష్ మీడియంతో పాటు ఏటా ఒక్కో తరగతికీ ఐబీ సిలబస్ అమలు.



# వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో 2024




**2019 మేనిఫెస్టో 99% హామీల అమలు**

**మా నమ్మకం నువ్వే జగన్**

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో-2024
వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో-2024



# మహిళలు

**కడుపులో ఉన్న బిడ్డ దగ్గర నుంచి, పండుముసలి వయసు వరకు ప్రతిఒక్కరికీ తోడుగా జగనన్న ప్రభుత్వం**

## వైయస్ఆర్ చేయూత

- తమ కాళ్ల పై తాము నిలబడేలా..

**ఇక పై రూ.1.50 లక్షల వరకు**

**33.15 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు ప్రతి ఏటా రూ.18,750 చొప్పున 4 విడతల్లో రూ.75 వేలు ఇచ్చాం. ఇలా ఇప్పటికే రూ.19,189 కోట్లు అందించాం. వచ్చే 5 ఏళ్లలో నాలుగు విడతల్లో రూ.18,750 చొప్పున మరో రూ.75 వేలు అందిస్తాం. మొత్తంగా 8 విడతల్లో రూ.1.50 లక్షల లబ్ధి.**

### వచ్చే 5 ఏళ్లూ కొనసాగుతుంది

- 45-60 ఏళ్ల వయసున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అక్కచెల్లెమ్మలకు ఏదో ఒక ఆదాయం ఉంటే ఆ కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకుంటుందని భావించి... అది పెన్షన్ కావొచ్చు, లేదా చేయూత కావొచ్చు... ఇలా ఉండేలా చేయూత పథకాన్ని కొనసాగిస్తూ ఏటా రూ.18,750 చొప్పున 4 విడతల్లో వచ్చే 5 ఏళ్లలో మరో రూ.75 వేలు ఇస్తాం. బ్యాంకులతో, ప్రఖ్యాత సంస్థలతో టై అప్ కోసం సూచనలు, సలహాలు ఇస్తూ, లేదా వారి సొంత వ్యాపారం ద్వారా వారు నిలదొక్కుకునేందుకు ఈ పథకం ఉపయోగపడుతుంది.

## వైయస్ఆర్ కాపు నేస్తం

- కాపు అక్కచెల్లెమ్మలకు భరోసా

**ఇక పై రూ.1.20 లక్షల వరకు**

**4.63 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు ప్రతి ఏటా ఈ 5 ఏళ్లలో. రూ.15,000 చొప్పున 4 విడతల్లో రూ.60 వేలు ఇచ్చాం.ఇలా ఇప్పటికే రూ.2,030 కోట్లు అందించాం. వచ్చే 5 ఏళ్లలో 4 విడతల్లో రూ.15,000 చొప్పున మరో రూ.60 వేలు అందిస్తాం. మొత్తంగా 8 విడతల్లో రూ.1.20 లక్షల లబ్ధి.**

- కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాల అక్కచెల్లెమ్మలకు ఏదో ఒక ఆదాయం ఉంటే ఆ కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకుంటుందని భావించి.. అది పెన్షన్ కావొచ్చు, కాపు నేస్తం కావొచ్చు.. ఇలా ఉండేలా వైయస్ఆర్ కాపు నేస్తం పథకాన్ని కొనసాగిస్తూ 45 నుంచి 60 ఏళ్లలోపు ఆ వర్గాల నిరుపేద అక్కచెల్లెమ్మలకు ఏటా రూ.15 వేల చొప్పున 4 విడతల్లో వచ్చే 5 ఏళ్లలో మరో రూ.60 వేలు అందిస్తాం.

## వైయస్ఆర్ ఈబీసీ నేస్తం

- అగ్రవర్ణాల పేద అక్కచెల్లెమ్మలకు చేదోడు

**ఇక పై రూ.1.05 లక్షల వరకు**

**ఈ 5 ఏళ్లలో ఇప్పటికే 4.95 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు రూ.1,877 కోట్లు అందించాం. వచ్చే 5 ఏళ్లలో 4 విడతల్లో రూ.15,000 చొప్పున మరో రూ.60 వేలు అందిస్తాం. మొత్తంగా 7 విడతల్లో రూ.1.05 లక్షల లబ్ధి.**

- రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, వెలమలతో పాటు ఇతర ఓసీ సామాజిక వర్గాలకు చెందిన పేద అక్కచెల్లెమ్మలకు ఏదో ఒక ఆదాయం ఉంటే ఆ కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకుంటుందని భావించి అది పెన్షన్ కావొచ్చు, ఈబీసీ నేస్తం కావొచ్చు.. ఇలా ఉండేలా వైయస్ఆర్ ఈబీసీ నేస్తం పథకాన్ని కొనసాగిస్తూ 45 నుంచి 60 ఏళ్లలోపు ఆ వర్గాల నిరుపేద అక్కచెల్లెమ్మలకు ఏటా రూ.15వేల చొప్పున 4 విడతల్లో వచ్చే 5 ఏళ్లలో మరో రూ.60 వేలు అందిస్తాం.

## జగనన్న అమ్మఒడి

- పిల్లల చదువులకు తోడుగా..

**ఇక పై రూ.17,000కు పెంచి కొనసాగిస్తాం**

**పిల్లలను బడులకు పంపే పేద తల్లులకు ఏటా రూ.15వేలు చొప్పున 44.48 లక్షల మందికి రూ.26 వేల కోట్లకు పైగా ఇప్పటికే అందించాం. వచ్చే 5 ఏళ్లలో ఏటా రూ.17వేల చొప్పున మరో రూ.85 వేలు అందిస్తాం. మొత్తంగా రూ.1.45 లక్షల లబ్ధి.**

### వచ్చే 5 ఏళ్లూ రూ.17వేలకు పెంచి కొనసాగిస్తాం

- జగనన్న అమ్మ ఒడి ద్వారా పిల్లలను బడికి పంపే ప్రతి పేద తల్లికి ఏటా రూ.15వేల చొప్పున వచ్చే 5 ఏళ్లలో మరో రూ.75 వేలు అందిస్తాం. తల్లులకు ప్రశ్నించే హక్కు కల్పిస్తూ ఏటా మరో రూ.2 వేలు చొప్పున 5 ఏళ్లలో రూ.10వేలు వారి పిల్లల ప్రభుత్వ స్కూళ్ల బాగోగుల కోసం SMF, TMF రూపంలో స్కూళ్లకు జమ చేస్తాం. **మొత్తంగా అమ్మ ఒడి ద్వారా మరో రూ.85 వేల లబ్ధి**. చదువులను ప్రోత్సహించడానికి 75% హాజరు తప్పనిసరి ఇప్పటిలాగే.

## వైయస్ఆర్ ఆసరా, '0' వడ్డీ రుణాలు

- అక్కచెల్లెమ్మలకు బాసటగా..

**ఇప్పటికే వైయస్ఆర్ ఆసరా ద్వారా రూ.25,571 కోట్లు ఇచ్చాం. '0' వడ్డీ రుణాలు మరో రూ.4,969 కోట్లు ఇచ్చాం.**

### 2019 మేనిఫెస్టోలో చెప్పినట్టుగా...

- 2019 ఎన్నికల రోజు వరకు అక్కచెల్లెమ్మలకు ఉన్న పొదుపు సంఘాల రుణాల మొత్తం రూ.25,571 కోట్లను ఇచ్చిన మాట ప్రకారం 4 దఫాల్లో ఇప్పటికే చెల్లించామని సగర్వంగా తెలియజేస్తున్నాం.
- రూ.3 లక్షల దాకా రుణాల మీద '0' వడ్డీ కార్యక్రమం **వచ్చే 5 ఏళ్లు కూడా కొనసాగుతుంది.**

## వైయస్ఆర్ కళ్యాణమస్తు-షాదీ తోఫా

- చదువులను ప్రోత్సహిస్తూ.. పేదింట పెళ్లి వేడుక

**ఈ 5 ఏళ్లలో ఇప్పటికే 56 వేల మంది చెల్లెమ్మలకు రూ.427 కోట్లు అందించాం.**

- ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ చెల్లెమ్మల వివాహానికి రూ.లక్ష, బీసీ చెల్లెమ్మలకు రూ.50 వేలు, విభిన్న ప్రతిభావంతులకు ఇప్పటికే రూ.లక్షన్నర అందిస్తున్నాం. **వచ్చే 5 ఏళ్లూ కొనసాగిస్తాం.**
- చదువులను ప్రోత్సహిస్తూ పదో తరగతి ఉత్తీర్ణత తప్పనిసరి.

## మహిళా సాధికారత

- అక్కచెల్లెమ్మలకు ఆర్థిక, రాజకీయ స్వావలంబన

- 2019 కేబినెట్‌లో మహిళలకు 3 మంత్రి పదవులు ఇస్తే, 2022లో పునర్ వ్యవస్థీకరణలో 4 మంత్రి పదవులు దక్కాయి. వార్డు మెంబర్ నుంచి మేయర్ల వరకు చట్టం చేసి మరీ అన్నింటా 50% పదవులు అక్కచెల్లెమ్మలకే. ■ దేశంలో తొలిసారి నామినేటెడ్ పదవుల్లో, నామినేషన్ పనుల్లో 50% మహిళలకే కేటాయించేలా చట్టం చేశాం. ఆలయ కమిటీల్లోనూ చట్టం చేసి మరీ 50% రిజర్వేషన్ కల్పించాం.



## పేదలందరికీ ఇళ్ల పట్టాలు, ఇళ్లు

- సొంతింటి కల సాకారం

**ఇప్పటికే 31 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు ఇళ్ల పట్టాలు అందించాం**

### 2019 మేనిఫెస్టోలో చెప్పినట్టుగా...

- పేదలందరికీ పక్కా ఇళ్లు కట్టిస్తున్నాం. 22.5 లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టి, ఇప్పటికే 9.2 లక్షలకు పైగా పూర్తి చేశాం. మిగిలినవి వేగంగా పనులు జరుగుతున్నాయి.
- అక్కచెల్లెమ్మల పేరిటే ఇళ్ల పట్టాలు, రిజిస్ట్రేషన్, ఇంటి నిర్మాణానికి పావలా వడ్డీకే రూ.35 వేల రుణం, ఉచితంగా ఇసుక, తక్కువ ధరకే నిర్మాణ సామగ్రి అందించాం. దేశంలోనే తొలిసారిగా లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలపై సర్వహక్కులూ కల్పిస్తూ కన్వేయన్స్ డీడ్స్, రిజిస్ట్రేషన్ చేసి మరీ ఇచ్చాం.

### వచ్చే 5 ఏళ్లలో..

- అర్హులై ఉండి, ఇళ్ల పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఇళ్ల పట్టాలు ఇచ్చే కార్యక్రమాన్ని కొనసాగిస్తూ, వచ్చే 5 ఏళ్లలో మిగిలిపోయిన మరో 10 లక్షల ఇళ్ల నిర్మాణాలు చేపడతాం.

**మొత్తం: 22.5 లక్షలు + 10 లక్షలు = 32.5 లక్షల ఇళ్లు**

## పట్టణ గృహ నిర్మాణం

- పట్టణ పేదల సొంతింటి కల సాకారం

### 2019 మేనిఫెస్టోలో చెప్పినట్టుగా...

- పట్టణ పేదలకు 300 చదరపు అడుగుల ఇళ్లపై అప్పుల భారాన్ని ప్రభుత్వమే భరించి సొంతింటి కల సాకారం చేశాం. 300 చదరపు అడుగుల ఇళ్లను ఉచితంగా ఇచ్చాం. 360, 430 చ.అ. ఇళ్లపై లబ్ధిదారులు మొదట కట్టాల్సిన వారి వాటాలో 50% సబ్సిడీ ఇచ్చాం.
- అన్ని మౌలిక సదుపాయాలతో 2.62 లక్షల టిడ్కో ఇళ్ల నిర్మాణంలో 1.5 లక్షల ఇళ్లను పూర్తి చేసి ఈ ఒక్కో 300 చదరపు అడుగుల ఇంటినీ లబ్ధిదారులకు రూపాయికే అందించాం. అంతేకాకుండా ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చాం.
- **వచ్చే 5 ఏళ్లలో.. రూ.1,000 కోట్లు ఏటా ఇస్తూ రూ.2,000 కోట్ల కార్పస్ ఫండ్‌తో పట్టణ ప్రాంతాల్లో, మధ్యతరగతి వారి కోసం దశలవారీగా ఎంఐజీ లేఅవుట్ల అభివృద్ధి.**

- అక్కచెల్లెమ్మల రక్షణ కోసం దిశ యాప్ తీసుకొచ్చాం. దిశ పోలీసు స్టేషన్లు, గ్రామంలోనే మహిళా పోలీస్, దిశ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ ఏర్పాటు చేశాం. **ఇది ఇలానే కొనసాగుతుంది.**
- **వైయస్ఆర్ సంపూర్ణ పోషణ** ద్వారా గర్భిణులు, బాలింతలకు సంపూర్ణ పౌష్టికాహారం అందిస్తున్నాం. గర్భిణులకు ప్రసవం అయ్యాక **వైయస్ఆర్ ఆరోగ్య ఆసరా** ద్వారా రూ.5వేలు అందిస్తున్నాం. అధునాతన వసతులు, ఏసీ సౌకర్యంతో రాష్ట్ర వ్యాప్తంగా 500 **వైయస్ఆర్ తల్లీ బిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలు** తీసుకొచ్చాం.
- **మహిళా ఉద్యోగులకు చైల్డ్ కేర్ లీవు** 180 రోజులకు పెంచాం. సర్వీసులో ఎప్పుడైనా వాడుకునే వీలు wwకల్పించాం.
- **జగనన్న పాల వెల్లువ**తో అమూల్‌తో ఒప్పందం వల్ల పోటీ పెంచి 3.60 లక్షల మంది మహిళలు లీటరుపై అదనంగా రూ.10 నుంచి రూ.20 వరకు అధిక ధరలు పొందేలా చేశాం.

**అక్కచెల్లెమ్మలకు ఇప్పటికే డీబీటీ ద్వారా రూ.1,89,519 కోట్లు, నాన్ డీబీటీ ద్వారా రూ.94,347 కోట్లు, మొత్తం రూ.2,83,866 కోట్లు అందించాం.**

# పింఛన్ల కొనసాగింపు

- ఒకటో తేదీనే ఆర్థిక భరోసా

**పెన్షన్ కానుకను రూ.3,000 నుంచి రూ.3,500కు క్రమంగా పెంచుకుంటూ పోతాం. జనవరి 2028 నుంచి రూ.3,250, జనవరి 2029 నుంచి రూ.3,500 ఇస్తాం.**

**ఏటా రూ.24,000 కోట్ల చొప్పున పెన్షన్ల కోసం ఇప్పటికే చేసిన మొత్తం వ్యయం రూ.88,650 కోట్లు.**

### 2019 మేనిఫెస్టోలో చెప్పినట్టుగా...

- ప్రతి నెలా ఒకటో తేదీనే, సూర్యోదయానికంటే ముందే గుడ్ మార్నింగ్ చెబుతూ, పెన్షనర్ల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ, గడప వద్దనే వాలంటీర్ల ద్వారా పెన్షన్ అందిస్తున్నాం.
- పింఛన్ల అర్హత వయసు 65 నుంచి 60 ఏళ్లకు తగ్గించాం.
- అవ్వాతాతలు, వితంతువులు, దివ్యాంగుల పింఛన్ రూ.3వేలకు పెంచాం. దీర్ఘకాలిక రోగులకు రూ.3 వేల నుంచి రూ.10వేల వరకు ఇస్తున్నాం.

**ఈ పెన్షన్లు ఇంటి వద్దనే వాలంటీర్ల ద్వారా ఇచ్చే కార్యక్రమం వచ్చే 5 ఏళ్లూ కొనసాగిస్తాం**

**దేశంలోనే అత్యధిక పెన్షన్ రూ.3,000 ఇస్తున్న రాష్ట్రం, ఏటా పెన్షన్ల కోసం రూ.24 వేల కోట్ల అత్యధిక వ్యయం చేస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్.**

| రాష్ట్రం | జనాభా | పెన్షనర్లు | నెలకు ఇచ్చేది | ఏటా వ్యయం |
|---|---|---|---|---|
| ఆంధ్రప్రదేశ్ | 5.10 కోట్లు | 66.34 లక్షలు | రూ.3,000 | రూ.24,000 కోట్లు |
| తెలంగాణ | 4.01 కోట్లు | 43.09 లక్షలు | రూ.2,016 | రూ.12,230 కోట్లు |
| ఉత్తరప్రదేశ్ | 24.02 కోట్లు | 80.64 లక్షలు | రూ.1,000 | రూ.9,592 కోట్లు |
| రాజస్థాన్ | 8.31 కోట్లు | 90.15 లక్షలు | రూ.750 | రూ.8,114 కోట్లు |
| కేరళ | 3.46 కోట్లు | 48.14 లక్షలు | రూ.1,600 | రూ.7,295 కోట్లు |

# స్వయం ఉపాధిని ప్రోత్సహిస్తూ...

## మత్స్యకారులు

**మత్స్యకార భరోసా ఇక పై రూ.1 లక్ష వరకు**



**వైయస్ఆర్ మత్స్యకార భరోసా ద్వారా ఇప్పటికే 2.43 లక్షల మందికి రూ.538 కోట్లు అందించాం. 5 విడతల్లో ఒక్కొక్కరికీ రూ.10 వేల చొప్పున రూ.50 వేలు లబ్ధి చేకూరింది. ఈ పథకాన్ని కొనసాగిస్తూ వచ్చే 5 ఏళ్లలో ఒక్కొక్కరికీ మరో రూ.50 వేలు అందిస్తాం. మొత్తంగా ప్రతి మత్స్యకారుడికి రూ.1 లక్ష లబ్ధి.**

### 2019 మేనిఫెస్టోలో చెప్పినట్టుగా...

- డీజిల్‌పై సబ్సిడీని లీటరుకు రూ.6 నుంచి రూ.9కి పెంచి ఇప్పటికే అందిస్తున్నాం. డెడికేటెడ్ పెట్రోల్ బంకుల్లో డీజిల్ నింపుకొనేటప్పుడే ఈ సబ్సిడీ ఇచ్చేలా ఏర్పాటు చేశాం.
- వేటకు వెళ్లి ప్రమాదవశాత్తూ మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా రూ.10 లక్షలకు ఇప్పటికే పెంచాం.

### మేనిఫెస్టోలో చెప్పకపోయినా...

- మత్స్యకారుల బంగారు భవితకు 4 పోర్టులు, 10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు నిర్మిస్తున్నాం.

## ఆటో / టాక్సీ

**ఇక పై రూ.1 లక్ష వరకు**



**సొంత ఆటో, టాక్సీ నడిపేవారికి వైయస్ఆర్ వాహనమిత్ర ద్వారా ఏటా రూ.10వేల చొప్పున ఒక్కొక్కరికీ రూ.50వేలు అందించాం. ఇలా 5 ఏళ్లలో ఇప్పటికే 2.76 లక్షల మందికి రూ.1,302 కోట్లు ఇచ్చాం. ఈ పథకాన్ని కొనసాగిస్తూ వచ్చే 5 ఏళ్లలో ఒక్కొక్కరికీ మరో రూ.50 వేలు అందిస్తాం. మొత్తంగా ఒక్కొక్కరికీ రూ.1 లక్ష లబ్ధి.**

### వచ్చే 5 ఏళ్లలో..

- సొంత టిప్పర్/లారీ నడిపేవారికీ ఈ పథకాన్ని వర్తింప చేస్తాం.
- ఆటో, మ్యాక్సీక్యాబ్, ట్యాక్సీ, టిప్పర్/లారీ డ్రైవర్లు ప్రమాదవశాత్తూ మరణిస్తే రూ.10 లక్షల బీమా
- ఆటో, ట్యాక్సీ, లారీ కొనుగోలు కోసం బ్యాంకుల నుంచి రుణాలు తీసుకునే వారికి రూ.3 లక్షల వరకు.. వారిపైన 6% వరకే వడ్డీ భారం ఉండేలా, మిగతా వడ్డీ భారాన్ని మేమే భరిస్తాం.

## న్యాయవాదులు

- వైయస్ఆర్ లా నేస్తం ద్వారా జూనియర్ న్యాయవాదులకు మూడేళ్లపాటు ప్రతి నెలా రూ.5 వేలు స్టైపెండ్ చొప్పున 6 నెలలకోసారి రూ.30 వేలు ఇప్పటికే ఇస్తున్నాం. ఈ 5 ఏళ్లలో ఇప్పటికే 5,781 మందికి సుమారు రూ.42 కోట్లు ఇచ్చాం. **వచ్చే 5 ఏళ్లూ ఈ పథకాన్ని కొనసాగిస్తాం.** ■ న్యాయవాదుల వెల్ఫేర్ ఫండ్‌కు రూ.100 కోట్లు ఇప్పటికే కేటాయించాం.

## చేనేత కార్మికులు

**ఇక పై రూ.2.4 లక్షల వరకు**



**ఈ 5 ఏళ్లలో నేతన్నల సంక్షేమం, అభివృద్ధి కోసం ఇప్పటికే చేసిన మొత్తం వ్యయం రూ.3,706 కోట్లు. వైయస్ఆర్ నేతన్న నేస్తం ద్వారా మగ్గం ఉన్న ప్రతి చేనేత కుటుంబానికీ ఏటా రూ.24వేల చొప్పున 5 ఏళ్లలో ఇప్పటికే రూ.1.20 లక్షలు అందించాం. ఈ పథకాన్ని కొనసాగిస్తూ వచ్చే 5 ఏళ్లలో మరో రూ.1.20 లక్షలు అందిస్తాం. మగ్గం ఉన్న ప్రతి చేనేత కుటుంబానికీ మొత్తంగా రూ.2.4 లక్షల లబ్ధి.**

### మేనిఫెస్టోలో చెప్పకపోయినా...

- ఆప్కోకు (గత ప్రభుత్వ బకాయిలు రూ.103 కోట్లతో సహా) రూ.468 కోట్లు ఇప్పటికే చెల్లించాం.
- పద్మశాలీలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేశాం.

**వచ్చే 5 ఏళ్లూ ఈ పథకాలు, వీరందరి సంక్షేమం ఇలాగే కొనసాగిస్తాం**

# యువత - ఉపాధి

- జాబ్ ఓరియంటెడ్ కరిక్యులమ్

**5 ఏళ్లలో ఇప్పటికే ఇచ్చిన మొత్తం ఉద్యోగాలు 6.48 లక్షలు**

- **రాష్ట్రంలోని 175 స్కిల్ హబ్‌లు, 26 స్కిల్ డెవలప్‌మెంట్ కాలేజీలు, ఒక స్కిల్ యూనివర్సిటీని అభివృద్ధి చేస్తూ.. వాటిలో నైపుణ్య శిక్షణ పొందే యువతకు ప్రతి నెలా Paid Internship ఇస్తాం. అబ్బాయిలకు - రూ.2,500, అమ్మాయిలకు - రూ.3,000.**

### 2019 మేనిఫెస్టోలో చెప్పినట్టుగా...

- గ్రామ సచివాలయాల ఏర్పాటు ద్వారా 1,35,819 శాశ్వత ఉద్యోగాలు ఇప్పటికే కల్పించాం.
- 50 నుంచి 70 ఇళ్లకో వాలంటీర్ చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 2.66 లక్షల వాలంటీర్ల నియామకం ఇప్పటికే చేశాం.
- డీఎస్సీ ద్వారా 21వేలకుపైగా ఉద్యోగాలు, వైద్య ఆరోగ్య శాఖలో 54వేలకుపైగా ఉద్యోగాలు.. ఇలా 2.31 లక్షల శాశ్వత ఉద్యోగాలు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్‌తో కలిపి 5 ఏళ్లలో ఇచ్చిన మొత్తం ఉద్యోగాలు 6.48 లక్షలు. ■ పరిశ్రమల్లో 75% ఉద్యోగాలు స్థానికులకే ఇచ్చేలా చట్టం చేశాం.
- ప్రత్యేక హోదా కోసం చిత్తశుద్ధితో ప్రయత్నాలు కొనసాగించాం.

### మేనిఫెస్టోలో చెప్పకపోయినా...

- **జగనన్న విదేశీ విద్యాదీవెన**తో.. క్యూఎస్ ర్యాంకింగ్/టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ర్యాంకింగ్స్ ప్రకారం 21 ఫ్యాకల్టీల్లో ప్రపంచంలోని టాప్ 50 ర్యాంకుల్లో ఉన్న 320 కాలేజీల్లో సీటు సంపాదించిన వారికి గరిష్ఠంగా రూ.1.25 కోట్ల వరకు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇప్పటికే అందిస్తున్నాం.
- ఎంఐటీ, హార్వర్డ్, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్, కొలంబియా యూనివర్సిటీ వంటి ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీలు, కాలేజీలు అందించే 2,000కు పైగా ఖరీదైన కోర్సులను ఎడెక్స్ ద్వారా ఉచితంగా ఆన్‌లైన్‌లో మన కరిక్యులమ్‌లో భాగంగా వారిచ్చే సర్టిఫికెట్లతో మన కాలేజీల్లోనే అందుబాటులోకి తెచ్చాం.
- జాబ్ ఓరియంటెడ్ కరిక్యులమ్, నాలుగేళ్ల ఆనర్స్ కోర్సులు, కంపల్సరీ ఇంటర్న్‌షిప్. మైక్రోసాఫ్ట్, సేల్స్ ఫోర్స్ వంటి 2.5 లక్షల సర్టిఫికేషన్స్‌తో స్కిల్స్ అభివృద్ధి

### వచ్చే 5 ఏళ్లలో...

- క్రమం తప్పకుండా గ్రూప్ -1, గ్రూప్ - 2 మొదలైన పోటీ పరీక్షల నోటిఫికేషన్లు ప్రకటించి.. యూపీఎస్సీ తరహాలో నిర్దిష్ట సమయంలో పరీక్షల నిర్వహణ.
- తిరుపతిలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం.
- విశాఖలో స్టార్టప్ హబ్ ■ ప్రతి జిల్లా కేంద్రంలో స్కిల్ కాలేజీ, ప్రతి నియోజకవర్గంలో స్కిల్ హబ్ ఏర్పాటు చేస్తాం.
- పదో తరగతి డ్రాపవుట్లు, ఐటీఐ, పాలిటెక్నిక్ విద్యార్థులను ఒకే క్యాంపస్‌లోకి తీసుకొచ్చి శిక్షణ ఇచ్చేలా స్కిల్ హబ్స్.
- ప్రతి జిల్లాలోనూ క్రీడా మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ. ■ విశాఖలో ప్రపంచ స్థాయి క్రీడా స్టేడియం
- స్థానిక క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు 'ఆడుదాం ఆంధ్రా' కొనసాగింపు.
- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, చాట్ జీపీటీ వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రభుత్వ బడుల్లోని విద్యార్థులకు బోధించేందుకు ఇంజినీరింగ్ విద్యార్థులను ఫ్యూచర్ స్కిల్ ఎక్స్‌పర్టులుగా నియమించి వారికి రూ.12వేల స్టైపెండ్, క్రెడిట్లు ఇస్తాం.
- విద్యార్థులను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు మరిన్ని చర్యలు.
- ప్రత్యేక హోదా కోసం నిరంతర కృషి కొనసాగిస్తాం.



# విద్యారంగం

- మన పిల్లలను గ్లోబల్ సిటిజన్లుగా..

**విద్యారంగంలో కేవలం సంస్కరణల కోసమే ఇప్పటికే చేసిన వ్యయం రూ.73 వేల కోట్లు**

ప్రభుత్వ బడుల్లో నాడు-నేడు, ఇంగ్లీష్ మీడియం, 6వ తరగతి నుంచి డిజిటల్ క్లాస్ రూములు, డిజిటల్ ఎడ్యుకేషన్, 8వ తరగతి పిల్లలకు ట్యాబులు, 3వ తరగతి నుంచే టోఫెల్ శిక్షణ, సబ్జెక్ట్ టీచర్, బైలింగ్వల్ టెక్స్ట్ బుక్స్, బైజూస్ కంటెంట్, సీబీఎస్ఈ నుంచి ఐబీ సిలబస్ వరకు ప్రయాణం. ఇలా మన పిల్లలకు అంతర్జాతీయ స్థాయి విద్య అందించే దిశగా అడుగులు వేయగలిగాం.

### 2019 మేనిఫెస్టోలో చెప్పినట్టుగా...

- జగనన్న అమ్మఒడి ■ ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ మీడియం చదువులు
- జగనన్న విద్యాదీవెన ■ జగనన్న వసతిదీవెన
- మనబడి నాడు-నేడు ■ జగనన్న గోరుముద్ద

### మేనిఫెస్టోలో చెప్పకపోయినా...

- జగనన్న విద్యా కానుక ద్వారా ఉచితంగా యూనిఫాం, బ్యాగు, షూస్, సాక్సులు, బెల్టు, బైలింగ్వల్ టెక్స్ట్‌బుక్స్, వర్క్ బుక్స్, ఆక్స్ ఫర్డ్ డిక్షనరీ మొదలైనవి ఇస్తున్నాం.
- ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ మీడియం, సీబీఎస్ఈ నుంచి ఐబీ దాకా ప్రయాణం. ■ 8వ తరగతి పిల్లలకు, టీచర్లకు బైజూస్ కంటెంట్‌తో ఉచితంగా ట్యాబులు ఇప్పటికే ఇచ్చాం.
- 62,000 ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్‌తో 6వ తరగతి నుంచి ప్రతి తరగతిలోనూ డిజిటల్ బోధన. ఇవి ఆన్‌లైన్‌లోనూ, ఆఫ్‌లైన్‌లోనూ పనిచేస్తాయి.
- ప్రతీ బడిలోనూ ఇంగ్లీష్ ల్యాబులు, 1 నుంచి 5వ తరగతి పిల్లలకు ప్రతీ బడిలోనూ ఒక స్మార్ట్ టీవీ చొప్పున 45,000 స్మార్ట్ టీవీలు, ఇంగ్లీష్ ల్యాబులకు ఇప్పటికే అనుసంధానం.
- 3వ తరగతి నుంచే టోఫెల్ శిక్షణ, సబ్జెక్ట్ టీచర్ కాన్సెప్ట్.
- 7 నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న 10 లక్షల మంది విద్యార్థినులకు ఉచితంగా శానిటరీ నాప్‌కిన్స్.
- 6,100 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చాం. మొత్తంగా 21,108 టీచర్ పోస్టులను భర్తీ చేశాం.
- ప్రతి మండలంలోనూ ఒక బాలికల జూనియర్ కాలేజీ ఏర్పాటు

### వచ్చే 5 ఏళ్లలో..

- వచ్చే 5 ఏళ్లలో అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, విదేశీ విద్యా దీవెన కొనసాగిస్తాం.
- అన్ని ప్రభుత్వ బడుల రూపురేఖలను మార్చే **మనబడి నాడు - నేడు కొనసాగిస్తాం.** అన్ని సంక్షేమ హాస్టళ్లు, అంగన్‌వాడీలు, డిగ్రీ కాలేజీల రూపురేఖలను మారుస్తాం.
- 2025 నుంచి ఒకటో తరగతికి ఐబీ విద్యావిధానం. ఇలా ప్రతి ఏడాది ఒక క్లాస్ పెంచుకుంటూ 2035 నాటికి పదో తరగతి విద్యార్థులకు ఐబీ, రాష్ట్ర బోర్డుల జాయింట్ సర్టిఫికేషన్.
- 8వ తరగతి విద్యార్థులకు ప్రతి ఏటా ట్యాబ్‌లు అందజేసే కార్యక్రమం కొనసాగిస్తాం.
- 18 యూనివర్సిటీల్లో కోర్టు కేసులతో పెండింగ్‌లో ఉన్న 3,295 అధ్యాపకుల పోస్టుల భర్తీ చేసే ప్రక్రియను కోర్టు కేసులను అధిగమించి మొదలుపెట్టాం. దాన్ని త్వరితగతిన పూర్తి చేస్తాం.
- డిజిటల్ ఎడ్యుకేషన్‌తో విద్యారంగాన్ని మరింత బలోపేతం చేస్తాం.

**వచ్చే 5 ఏళ్లూ ఈ సంక్షేమం, అభివృద్ధి ఇలాగే కొనసాగిస్తాం**

# వ్యవసాయ రంగం

- రైతు రాజయ్యాడు



**5 ఏళ్లలో రైతుల సంక్షేమం కోసం ఇప్పటికే ఖర్చు చేసింది రూ.1,84,567 కోట్లు**

**ఇప్పుడు ఏటా ఇస్తున్న రూ.13,500 ఇక పై రూ.16,000కు పెంపు. వచ్చే 5 ఏళ్లలో వైయస్ఆర్ రైతు భరోసా రూ.80 వేలు**

**5 ఏళ్లలో రూ.50 వేలు ఇస్తామని చెప్పినా ఇప్పటికే రూ.67,500 ఇచ్చాం. 54 లక్షల మందికి లబ్ధి. రాబోయే 5 ఏళ్లలో మరో రూ.80 వేలు ఇస్తాం. మొత్తంగా ఒక్కో రైతు కుటుంబానికి రూ.1.47 లక్షల లబ్ధి.**

### 2019 మేనిఫెస్టోలో చెప్పినట్టుగా...

- రైతు భరోసా ద్వారా రూ.50,000 ఇస్తామని చెప్పినా... చెప్పిన దానికంటే మిన్నగా ప్రతి రైతుకు ఏటా వైయస్ఆర్ రైతు భరోసా ద్వారా రూ.13,500 చొప్పున 5 ఏళ్లలో ఇప్పటికే రూ.67,500 ఇచ్చాం.
- ఉచిత పంటల బీమా ■ సున్నా వడ్డీ పంట రుణాలు
- దేశంలో ఎక్కడా లేని విధంగా కౌలు, అటవీ, దేవాదాయ భూముల సాగుదారులకూ 'రైతు భరోసా'.
- వ్యవసాయానికి పగటి పూటే 9 గంటల ఉచిత కరెంట్
- 'వైయస్ఆర్ జలకళ' ద్వారా ఉచితంగా బోర్లు వేసేందుకు అడుగులు పడ్డాయి.
- రూ.3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేశాం. వ్యవసాయ ట్రాక్టర్లకు రోడ్ ట్యాక్స్, టోల్ ట్యాక్స్ రద్దు.
- ఆక్వా జోన్‌లో ఉన్న 10 ఎకరాలలోపు ఆక్వా రైతులకు కరెంటు యూనిట్ రూ.1.50కే ఇచ్చాం.
- రూ.2వేల కోట్లతో ప్రకృతి విపత్తుల సహాయ నిధి ఏర్పాటు చేశాం.
- వైయస్ఆర్ బీమా ద్వారా ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి రూ.7 లక్షలు ఇస్తున్నాం.
- ప్రతి నియోజకవర్గంలో శీతలీకరణ గిడ్డంగులు, గోదాములు, జిల్లా స్థాయిలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు అవసరం మేరకు ఏర్పాటు చేస్తున్నాం.
- సహకార రంగాన్ని పునరుద్ధరించాం. జగనన్న పాలవెల్లువ కార్యక్రమంలో అమూల్‌తో ఒప్పందం ద్వారా పోటీ పెంచి పాడి రైతులు లీటరుపై అదనంగా రూ.10 నుంచి రూ.20 వరకు అధిక ధరలు పొందేలా చేశాం.

### కౌలు రైతులు

- భూ యజమానులకు ఇబ్బంది లేకుండా కౌలు రైతులకు పంటపై హక్కు ఉండేలా (11 నెలలకు మించకుండా) రైతుల భూములకు రక్షణ కల్పిస్తూ చట్ట సవరణ చేశాం.
- దేశంలో తొలిసారిగా కౌలు రైతులను గుర్తించేందుకు చట్టబద్ధమైన ప్రక్రియ తీసుకొచ్చాం.
- సులభతరమైన విధానంలో కౌలు రైతులకు పంట సాగుదారు హక్కు పత్రాలు (సీసీఆర్‌సీ కార్డులు) గ్రామ సచివాలయాల్లోనే జారీ. మొత్తం 5 ఏళ్లలో 8.31 లక్షల మందికి కార్డులు ఇచ్చాం.
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కూడా రైతు భరోసా ఇస్తున్న ప్రభుత్వం మనదే.
- కౌలు రైతులకు కూడా రైతు భరోసా కింద పెట్టుబడి సొమ్మును ఇస్తున్న ప్రభుత్వం మనదే.
- నవరత్నాల్లో రైతులకు అమలు చేస్తున్న అన్ని పథకాలూ వీరికీ వర్తింపజేశాం.
- కౌలు రైతులకు సులభంగా రుణాలు అందించేందుకు చర్యలు తీసుకున్నాం.

### మేనిఫెస్టోలో చెప్పకపోయినా...

- **రైతులకు విత్తనం నుంచి పంట విక్రయం వరకు** అన్ని సేవలూ వారి ఊళ్లోనే అందించేందుకు 10,778 వైయస్ఆర్ రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, ఇతర సేవలు రైతు ముంగిటికే తెచ్చాం. ■ 162 కొత్త వైయస్ఆర్ అగ్రి టెస్టింగ్ ల్యాబుల ఏర్పాటు.
- వైయస్ఆర్ యంత్రసేవ ద్వారా ప్రతి ఆర్బీకే స్థాయిలోనూ సీహెచ్‌సీల ద్వారా యంత్రాలు అందుబాటులో ఉంచాం.
- ఈ-క్రాప్ బుకింగ్ ■ చిత్తూరు డెయిరీ పునరుద్ధరించాం. ■ వైయస్ఆర్ పశు బీమా అమలు చేశాం.
- వైయస్ఆర్ సంచార పశు ఆరోగ్య సేవ - 340 వాహనాలు.
- చేపలు, రొయ్యల మార్కెటింగ్‌కు 2,151 'ఫిష్ ఆంధ్రా' రిటైల్ దుకాణాలు ఏర్పాటు చేశాం.
- పశ్చిమగోదావరి జిల్లాలో ఆక్వా యూనివర్సిటీ ఏర్పాటుకు అడుగులు పడ్డాయి.
- ఆర్బీకే స్థాయిలో, మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో వ్యవసాయ సలహా మండళ్లు ఏర్పాటు చేశాం.
- గతంలో ఎన్నడూ లేని విధంగా, దళారుల ప్రమేయం లేకుండా, పొలం వద్దే ఆర్బీకేల ద్వారా ధాన్యాన్ని సేకరిస్తున్నాం. ఇంతకు ముందు ఎన్నడూ జరగని విధంగా ధాన్యం కొనుగోలులో జీఎల్టీ పేరిట ఎంఎస్పీతో కలిపి రైతులకు అదనంగా చెల్లిస్తున్నాం. వేరే రాష్ట్రాల్లో బోనస్ మాత్రమే ఇస్తారు. మన రాష్ట్రంలో అదనంగా ఏడాది పొడవునా జీఎల్టీ ఇస్తున్నాం. ఇలా ఇప్పటివరకు రూ.341 కోట్లు చెల్లించాం. దీని వల్ల ప్రతి రైతుకూ ఎకరాకు రూ.8వేల నుంచి రూ.10వేలు అదనంగా.. ఎంఎస్పీ కన్నా ఎక్కువ రైతుల చేతుల్లో పెడుతున్నాం.
- కేంద్రం మద్దతు ధర ప్రకటించిన పంటలకు కాకుండా మరో 6 పంటలకు కూడా మనం కనీస మద్దతు ధర ప్రకటించాం. ఆర్బీకేల్లో పోస్టర్లు పెట్టి ప్రకటిస్తున్నాం. శనగ, ఆయిల్ పామ్ రైతులను ఆదుకున్నాం.
- పొలంబడి ద్వారా మేలైన వ్యవసాయ పద్ధతుల్లో రైతులకు శిక్షణ.
- రైతులకు ప్రతిబంధకంగా ఉన్న అనేక భూ సమస్యలను పరిష్కరించాం. **అసైన్డ్ భూములపై పూర్తి హక్కులు, 22ఏలో ఉన్న ఇనామ్ భూముల తొలగింపు, భూములు లేని నిరుపేదలకు భూముల అసైన్‌మెంట్ చేయడం, లంక భూములు, చుక్కల భూములు, షరతులు గల పట్టాలు, ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు, గిరిజనులకు ఇచ్చిన డీకేటీ భూములు.. ఇలాంటి కార్యక్రమాల వల్ల లబ్ధి పొందిన వారు 20.24 లక్షల మంది, ఈ మొత్తం భూములు 35.45 లక్షల ఎకరాలు.**

**వచ్చే 5 ఏళ్లూ రైతు సంక్షేమం, అభివృద్ధి ఇలాగే కొనసాగిస్తాం**

# వైద్యరంగం

- వైద్యం పేదలకు చేరువైంది

**వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం**

విలేజ్ క్లినిక్‌లు, పీహెచ్‌సీ, సీహెచ్‌సీ, ఏరియా ఆస్పత్రులు, జిల్లా ఆస్పత్రుల నుంచి మెడికల్ కాలేజీల వరకు నాడు-నేడుతో అభివృద్ధి చేశాం. 17 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టాం. 54 వేలకుపైగా వైద్య సిబ్బంది నియామకం, మన గడప వద్దనే వైద్యం అందేలా వైయస్ఆర్ విలేజ్ క్లినిక్స్, ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు... ఇలా దేశానికే దిక్సూచిగా ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలు చేపట్టాం.

### 2019 మేనిఫెస్టోలో చెప్పినట్టుగా...

- వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ వార్షికాదాయ పరిమితి రూ.5 లక్షలకు పెంచాం. దీంతో రాష్ట్రంలోని 90%కిపైగా కుటుంబాలకు లబ్ధి చేకూరింది.
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో సుమారు 54 వేల మంది వైద్య సిబ్బందిని నియమించాం. దేశంలో స్పెషలిస్టు వైద్యుల కొరత **జాతీయ స్థాయిలో 61% ఉంటే మన రాష్ట్రంలో కేవలం 3.94% మాత్రమే.**
- **ఆరోగ్య ఆసరా** ద్వారా చికిత్స అనంతరం కోలుకునే సమయంలో ఆ కుటుంబానికి ఆర్థిక సాయం. రోజుకు రూ.225, గరిష్ఠంగా నెలకు రూ.5,000 వరకు చెల్లింపు. డాక్టర్ల సూచన మేరకు ఎన్ని రోజులైనా వర్తింపు.
- వైద్య రంగంలో నాడు- నేడు అమలు చేశాం.
- దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ.10,000 వరకు పింఛన్ అందిస్తున్నాం.

### మేనిఫెస్టోలో చెప్పకపోయినా...

- **ఆరోగ్యశ్రీ** పరిమితిని రూ.25 లక్షలకు పెంచాం. క్యాన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులకూ ఉచితంగా వైద్యం. ఆరోగ్యశ్రీలో ప్రొసీజర్లు 1059 నుంచి 3,257కు పెంచాం. నెట్‌వర్క్ ఆసుపత్రుల సంఖ్య 919 నుంచి 2,309కి పెంచాం.
- కోవిడ్ విపత్తును సమర్థంగా ఎదుర్కొని దేశానికే ఆదర్శంగా నిలిచాం. కోవిడ్‌ను, బ్లాక్ ఫంగస్‌ను ఆరోగ్యశ్రీలో చేర్చిన తొలి రాష్ట్రం మనదే.
- 104, 108 సేవల కోసం కొత్తగా 1,704 వాహనాలు, 500 తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలు అందుబాటులోకి తెచ్చాం.
- అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో డబ్ల్యూహెచ్ఓ / జీఎంపీ ప్రమాణాలున్న మందులు ఉంచాం.
- వైద్యం కోసం డాక్టర్ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా విలేజ్ క్లినిక్స్‌తో అనుసంధానమై ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్. రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు నిర్వహించి ప్రతి కుటుంబాన్నీ జల్లెడ పట్టి, గడప వద్దే ఆరోగ్య సమస్యలు గుర్తించి, ఉచితంగా వైద్యం, టెస్టులు, మందులు అందిస్తున్నాం.
- 17 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణం. తద్వారా మల్టీ స్పెషాలిటీ డాక్టర్ల సేవలు, టెర్షియరీ కేర్‌ను జిల్లా కేంద్రాలకు తెచ్చాం. 2023-24 విద్యా సంవత్సరంలో 5 కాలేజీల్లో ప్రారంభమైన అడ్మిషన్లు. వీటివల్ల అదనంగా వచ్చిన ఎంబీబీఎస్ సీట్లు 750.
- ఈ 5 ఏళ్లలోనే వచ్చిన పీజీ సీట్లు 801.
- 10,132 విలేజ్ హెల్త్ క్లినిక్స్, పట్టణ ప్రాంతాల్లో 542 అర్బన్ హెల్త్ క్లినిక్స్.
- **ఉద్దానం కిడ్నీ వ్యాధుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాం.** రూ.785 కోట్లతో వైయస్ఆర్ సుజలధార మంచినీటి ప్రాజెక్టు, పలాసలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్ - సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించాం.
- వెలిగొండ ప్రాజెక్టు 2 టన్నెళ్లను పూర్తి చేశాం. ప్రకాశం, నెల్లూరు, వైయస్ఆర్ జిల్లాల్లోని ఫ్లోరైడ్ ప్రభావిత మండలాల్లో 15.25 లక్షల జనాభాకు సురక్షిత తాగునీరు అందిస్తాం.
- గిరిజన ప్రాంతాల్లో 5 మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణం చేపట్టాం.
- తిరుపతిలో పిల్లల హార్ట్ సెంటర్, కడపలో సూపర్ స్పెషాలిటీ బ్లాక్, క్యాన్సర్ ఆసుపత్రి, మానసిక ఆరోగ్య కేంద్రం నిర్మించాం.

**వచ్చే 5 ఏళ్లూ ఈ సంక్షేమం, అభివృద్ధి ఇలాగే కొనసాగిస్తాం**

### వచ్చే 5 ఏళ్లలో...

- 5 కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తి చేయడంతో పాటు మిగతా 12 కొత్త మెడికల్ కాలేజీలను అందుబాటులోకి తీసుకొస్తాం. మొత్తం 2,550 ఎంబీబీఎస్ సీట్లు, 2,737 పీజీ మెడికల్ సీట్లు అందుబాటులోకి వస్తాయి.
- హృద్రోగ బాధితుల కోసం విశాఖ, గుంటూరు, కర్నూలులో 3 వైద్య హబ్‌లు.
- గుంటూరు, కర్నూలు, విశాఖ, కడప, కాకినాడ, అనంతపురంలో క్యాన్సర్ కేర్ సెంటర్లు అందుబాటులోకి తెస్తాం.
- కొత్తగా 17 నర్సింగ్ కాలేజీలు, వీటి ద్వారా 1,020 నర్సింగ్ సీట్లు అందుబాటులోకి తెస్తాం.


వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో-2024
వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో-2024